నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి యోగాసన పోటీల్లో వనజారెడ్డికి బంగారు పతకం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్ లో జిల్లాకు చెందిన సీనియర్ యోగా క్రీడాకారిణి వనజారెడ్డి ప్రతిభచాటారు. ఈ పోటీల్లో ట్రెడిషనల్ యోగాలో వనజారెడ్డి బంగారు పతకం సాధించారు. వనజారెడ్డి గతంలో పలు రాష్ట్ర, జాతీయస్థాయి యోగా పోటీల్లో రాణించారు.

సమ్మె నోటీసును అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు



హన్వాద : మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు రెండవసారి సమ్మె చేయుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధనుంజయ గౌడ్ సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణయ్య మాట్లాడుతూ గతంలో 42 రోజులు తమ సమస్యలు పరిష్కారం కోసం ధర్నా నిర్వహించామన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీకి ధర్నాను విరమించామన్నారు. కానీ నేడు మంత్రి ఇచ్చిన హామీ అమలు పరచుక పోవడంతో మళ్లీ సమ్మెలోకి వెళ్తున్నామని అన్నారు గ్రామపంచాయతీలో మురుగునీరు పారిశుద్ధ్యం నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని అన్నారు ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులకు..
ఈ- కేవైసీ గుబులు ?

- కుటుంబ సభ్యులందరూ వేలిముద్ర ఇవ్వాల్సిందే
- నిజమైన లబ్ధిదారుల గుర్తింపు లక్ష్యం
- కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకే
- తెలంగాణ వచ్చాక రేషన్ కార్డులు ఇవ్వనేలేదు
- అయోమయంలో గ్రామీణ ప్రజలు






క్రిష్టాలో మండల కేంద్రంలో..

నవతెలంగాణ -బల్మూరు

కుటుంబ సభ్యులందరూ ఒకేసారి వేలిముద్రలు రేషన్ దుకాణమునకు వచ్చి ఇవ్వవలసి ఉంటుందని ఆయా గ్రామాలలోని డీలర్లు గ్రామాలలో తెలియజేస్తున్నట్లు చెప్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం అధికారికంగా ప్రకటనల ద్వారా గాని ఎక్కడ ప్రచారం కాకపోవడంతో డీలర్లు చెబుతుండడంతో కొంత గందరగోళం నెలకొన్న అని చెప్పవచ్చు. ప్రస్తుతం తమ పిల్లలు చదువులలో ఇతర గ్రామాలలో పట్టణాలలో హాస్టల్లో ఉంటున్నారని వారు ఒకేసారి రావాలంటే తమకు ఇబ్బంది అవుతుందని వాపోతున్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకేసారి వచ్చి వేలిముద్రలు ఇవ్వకపోతే రేషన్ కార్డులో పేర్లు తొలగిస్తారని అంటూ ఏం చేయాలో తోచడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేవైసీ ద్వారా అర్హులైన లబ్దిదారులు ఎంతమంది ఉన్నారో తెలుసు కునేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు పౌర సరఫరాల సిబ్బంది అధికారులు డీలర్లు తెలుపుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మంచిదేనా అని



అధికార పార్టీ నాయకులు సమర్థిస్తుండగా ప్రతిపక్షాల వారు మాత్రం ఇదేక్కడి న్యాయమని పేద ప్రజలకు రేషన్ సరుకులు కూడా అందకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శిస్తున్నారు. కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి వేరు కాపురాలు ఉన్నవారికి నేటికీ రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ కేవైసీ ద్వారా వారికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయా గ్రామాల నాయకులు ప్రజలకు లక్ష చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఒక రేషన్ కార్డు కొత్త కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని ఉన్న రేషన్ కార్డులను ఈ కేవైసీ పేరుతో కుటుంబ సభ్యులను వేలిముద్రల పేరుతో తొలగించేందుకు చేస్తున్న కుట్రను

' కొత్త రేషన్ కార్డులు ఇవ్వమంటే ఉన్న రేషన్ కార్డులే పీకేస్తామంటున్నారు.. ఈ కేవైసీ (తెలుసుకో నీ కష్టమరును) ద్వారా ప్రభుత్వం మాత్రం సివిల్ సప్లై అధికారులకు డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు కుటుంబ సభ్యులు ప్రస్తుతం ఎక్కడ ఉంటున్నారు అనే వివరాలతో పాటు వివాహం అయి ఇతర గ్రామాలకు పట్టణాలకు వెళ్లారా ఇక్కడే ఉంటున్నారా లేదా కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించారా వంటి వివరాలు తెలుసుకునేందుకే ఈ కేవైసీ అంటూ చెప్పుకొస్తున్నారు. తద్వారా రేషన్ సరుకులు వృధాను అరికట్టడమే కాక అవసరమైన వారికి నూతన రేషన్ కార్డులు ఇచ్చేందుకు అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తుందని అధికారులు డీలర్లు చెప్పుకొస్తున్న నేపథ్యంలో ' నవతెలంగాణ కథనం..

ప్రభుత్వం వెంటనే ఆపాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేవైసీ నిర్వహించాలంటే ముందుగా గ్రామాలలో ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలని అనంతరం కొంత సమయం కేటాయించి గ్రామపంచాయతీల వద్ద గాని రేషన్ షాపుల వద్ద గాని బియ్యం ఇచ్చే సమయంలో కాకుండా ఇతర ఖాళీ సమయంలో గ్రామాలలోని వార్డుల వారీగా విభజించి వారికి వేలిముద్రలు వేసేందుకు అవకాశం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ వేలు ముద్ర కోరకు జనం బారులు



క్రిష్టా : రేషన్ బియ్యం తీసుకోవాలంటే రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరి వేలిముద్ర వేయాల్సిందేనన్నా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రేషన్ లబ్దిదారులు ఆధార్ మీసేవ కేంద్రాల వద్ద బారులుదీరారు, సోమవారం కృష్ణ మండలంలో ఆధార్ సెంటర్ వద్ద ఉదయం నుంచి భారీగా జనం బారులు తీరి నిలబడ్డారు, రేషన్ కార్డులో పేర్లు ఉన్న వారందరూ రేషన్ షాపులో వేలిముద్ర తప్పకుండా వేయాలని లేనియెడల రేషన్ బియ్యంతో పాటు పేరు కూడా తొలిగిపోతయానే ప్రభుత్వ ఆదేశాలతో జనాలంతా వచ్చి వేలిముద్ర రానివారు ఆధార్ సెంటర్, మీసేవలో గత ఐదు రోజుల నుంచి జనలాతో నిండిపోయింది. వేరే రాష్ట్రాలకు వలస పోయిన జనాలంతా కూడా రేషన్ కార్డు తొలగిపోతాయనే ఆందోళనకు లోనై చిన్న పిల్లలతో సహా వచ్చి వేలి ముద్ర కొరకు మీసేవ కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం వేలిముద్ర వేయడానికి చివరి తేదీ నిర్ణయించకపోవడంతో ప్రజలు ఆందోళనకు గురై రేషన్ షాపుల చుట్టూ మీ సేవ ఆధార్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు.

కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేత



నవతెలంగాణ -హన్వాడ

మండలం కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లా డారు తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం పేదలు ఎలాంటి ఇబ్బందులు పడ కుండా ఒక లక్ష 16 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు ఇవే కాక అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు ఎన్నికల సమయంలో కొన్ని పార్టీల వారు వచ్చి ప్రజలను మభ్యపెడతారని అన్నారు పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి ఎంపీపీ బాలరాజ్ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ ,సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, జంబులయ్య, జిల్లా కో ఆప్షన్ నెంబర్ అన్వర్, మండల కో ఆప్షన్ నెంబర్ మన్నాన్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,తహసీల్దార్ కిష్ట నాయక్ , ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు

దళితవాడలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలి



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలో దళితవాడలకు ఉచిత విద్యుత్తు 101 యూనిట్ల వరకు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో మూసాపేట ,అడ్డాకుల కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ధర్నాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి దళితవాడకు జీవో నెంబర్ 342 ప్రకారం101 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తూ, 101 యూనిట్ల పెంచాలని వారి డిమాండ్ చేశారు. కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా జీవో 342 వచ్చిందని తెలిపారు. ఈ జీవో 342 ప్రకారం ప్రతిదాంత కుటుంబానికి 101 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని ఉన్న, మండల కరెంటు ఏఈ లైన్మెన్ దళితుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఈ జిల్లాలో 26 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. అడ్డాకుల మండలంలో దాదాపు 800 మంది పైగా ఉన్నారు. ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటూ మళ్ళీ దళితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు ఇది దుర్మార్గం అన్నారు 101 యూనిట్ల నుంచి 300 వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ ,తమిళనాడు, ఢిల్లీ ఆంధ్ర ప్రదేశ్ ,రాష్ట్రాలలో 300 యూనిట్లు కరెంటు అమలు అవుతున్నది అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్ మండల నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ 101 యూనిట్లు గ్రామాల్లో సర్వే చేస్తే ఎక్కడ అమలు జరగడం లేదన్నారు. విద్యుత్ అధికారులు వెబ్సైట్లో పేర్లు నమోదు అయిన వారి నుంచి బలవంతంగా వసూలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో కేవీపీఎస్ నాయకులు జీవరత్నం, రమేష్, రామన్న, చంద్రకాంత్, శ్రీకాంత్, దేవదాస్, కృష్ణ, ప్రకాష్ ,అంజనేయులు, చంద్రయ్య, మన్నెం పర్శరాం, రమేష్, భాను, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి గ్రామ పంచాయితి కార్యాలయం ముందర, ఎస్వీఎస్ హాస్పిటల్ మహబూబ్ నగర్ వారి అధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ శంకర్, సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రారంభించారు. వార్డు సభ్యులు, వివేకానంద యువజన సంఘం సహకారంతో ఏర్పాటు చేయటం జరిగింది. దాదాపు 250 మందిని పరిశీలించి, ఉచిత మందులు పంపిణీ చేసి, ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయుటకు మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ హాస్పిటలుకు వెళ్లాలని సూచించారు. డాక్టర్. లావణ్య, ప్రియాంక, భావన, సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు మహేష్,వేణు,సమ్మ్మ వివేకానంద యుత్ క్లబ్బ కోఆర్డినేటర్ల్య ఉడిత్యాల మనోహర్లు పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి

నవతెలంగాణ- బాలానగర్

డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ప్రభుత్వం త్వరలో డీలర్ల సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు న్యాయ కోటి అన్నారు. సోమవారం బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న సమయంలో ఏర్పాటు చేసినట్లు తెలిసింది డీలర్ సమస్యలను త్వరలోనే పరిష్కరించవచ్చని ఆయన అన్నారు. రాష్ట్రంలో నెలకొంటున్న డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన అన్నారు. డీలర్ నాటి నుండి నేటి వరకు అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయన అన్నారు. బాలానగర్ మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు కేతిరెడ్డిపల్లి చెన్నారెడ్డి, రాజాపూర్ మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ చంద్రమౌళి , పలువురు పాల్గొన్నారు.



విద్యుత్ బిల్లులు తగ్గించాలని కరెంట్ ఆఫీస్ ముందు ధర్నా



నవతెలంగాణ- హన్వాద

మండలంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రైతు సంఘం ఆధ్వర్యంలో అధిక విద్యుత్ బిల్లుల వసూల్ పై సోమవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మీ లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన 342 జీవ ప్రకారం 101 యూనిట్ల వరకు ఉచితంగా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని అన్నారు దళితులకు ఈ జీవో ప్రకారం రీడింగ్ లేకుండా నెలరోజులు గడిచిన తర్వాత విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు మండలంలోని మాదారం మునిమోక్షం యారోన్ పల్లి లింగంపల్లి గుడిమల్కాపూర్ తంకర దాచేపల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాల లో దళితులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వెంటనే బిల్లులు తీసుకోకుండా విద్యుత్ అధికారు లు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తో పాటు పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడి సమ్మె 15వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్కు పది లక్షలు హెల్పర్ కు 500000 గ్రాజివిటీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు గౌసియా బేగం రవికుమారి, సునీత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ - మహమ్మదాబాద్

రాష్ట్ర ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఆరెకటిక సంఘం అధ్యక్షులు నితికారి ప్రేమ్లా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా ఆరెకటిక సంఘం సభ్యులు వివిధ సేవలు అందించినందుకు సంఘం సభ్యులు జమాల్పూర్ నాగరాజు, వినయ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్, శంకర్, రామచందర్ లకు " కర్మత్ సేవక్ అనే అవార్డు అందించారు. అనంతరం వారిని సన్మానించి ప్రశంస పత్రాలు అదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరెకటికలను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఫెడరేషన్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో సంఘం సభ్యులు సమాజ సేవలో అనేక కార్యక్రమాలు సేవలు అందించాలని సంఘం సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్షులు పుష్పరాజ్, రాష్ట్ర కోశాధికారి లాలాజీ, జిల్లా అధ్యక్షులు ఎస్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివాజీ, నర్సింగ్ రావు, సూర్య, బాబులాల్, ప్రకాష్ పాల్గొన్నారు.



ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ నాయకులు
- ఆశ వర్కర్ల సమ్మె ప్రారంభం
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజలకు అనునిత్యం ప్రాథమిక దశలో సేవలు చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం పరిచయమే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం ముందు సిఐటియు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏ రాములు హాజరై మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నటువంటి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఏ ఒక్క కార్మికులు కూడా సమ్మె చేయనవసరం లేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చాక గుడిలో పూజలు నిర్వహించే పూజారులతో సైతం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అత్యంత ఎక్కువగా సమ్మెలో నిర్వహించినటువంటి చరిత్ర మన రాష్ట్రంలో నిలబడిందని తెలిపారు.ఆశ వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరోగ్య క్షేత్రంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సాధారణమైనటువంటి ప్రజలకు హెల్త్ కార్డు వస్తున్న హెల్త్ సెక్టర్ లో పను విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆశ వర్కర్లకు హెల్త్ కార్డు ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఆశ వర్కర్లకు ప్రమాద బీమా సౌకర్యం అయిదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రతి ఒక్క పనిని ఆశ వర్కర్లు నిర్వహిస్తుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము ఇది సెంట్రల్ పాలసీ నేను జీతాలు పెంచేది లేదు అంటూ మొండిగా వ్యవహరిస్తున్నాడు చాలా సిగ్గుచేటు అన్నారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, చంద్రలేఖ ,సునీత, పద్మ భాగ్య ,భువనేశ్వరి ,మహాలక్ష్మి, సరిత,భాగ్యలక్ష్మి, మల్లేశ్వరి, వెంకటేశ్వరి సంధ్య, లోకేశ్వరి పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై సోమవారం నుండి ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె ను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు.ఆశాలపై పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం నం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్







నాయకులు సావిత్రి, అమ్మత, యాదమ్మ, వినీల, జంగమ్మ పాల్గొన్నారు.

మిడ్జిల్ : ఆశా వర్కర్లకు ప్రభుత్వము ఉద్యోగ భద్రత కల్పించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ఆశా వర్కర్ల సంఘం ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఎదురుగా నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణయ్య, ఆశా వర్కర్లు లక్ష్మమ్మ, యాదమ్మ, నర్మదా, చంద్రకళ, రాజేశ్వరి, తిరుపతమ్మ, నాగమణి లక్ష్మి, రాధిక, పుష్ప సునీత, వరలక్ష్మి , కవిత, సుజాత, విజయలక్ష్మి, శారదా, చెన్నమ్మ, పాల్గొన్నారు.

జడ్చర్ల: ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్.తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నేడు మొదటి రోజు జడ్చర్ల ఎర్ర సత్యం బస్టాండ్ ముందు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు బాగి కృష్ణయ్య, శివలీల, నర్సమ్మ, జయలక్ష్మి ,సమంత ,ఇంద్ర ,నజీమా, షబానా, సుగుణ, లక్ష్మీ వసంత ఇంద్రమ్మ పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో పనిచేస్తున్న ఆశ వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె ను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్, గ్రాజివిటీ సౌకర్యాలు కల్పించాలని, పారితోషికం కాకుండా కనీస వేతనాలు ఇవ్వాలని, ఆశాలపై పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం నం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సావిత్రి, అమ్మత, యాదమ్మ, వినీల, జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.





ప్రజావాణికి 12 ఫిర్యాదులు



నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదులు అందాయని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఆయన మాట్లాడారు పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చిత్త పరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికా రులను ఆయన ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన భరోసాని ఇచ్చారు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారిపట్ల మహిళలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి 3 సంబంధం ఫిర్యాదులు అందాయని 3 భార్యాభర్తల సంబంధించిన ఫిర్యాదులు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు 6 అందాయని ఆయన తెలిపారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వద్దు



నవ తెలంగాణ- ఆత్మకూరు

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.ఎస్.రత్నం,ఎస్ఐ నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ..గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండలు సందర్భంగా శాంతిభద్రతలకు విఘుతం కలిగించే విధంగా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్, లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు పోస్టులు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వారు అన్నారు.గణేష్ నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

చేనేత మగ్గాల పంపిణీ



నవతెలంగాణ -ఆత్మకూరు

అమర చింత పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత క్లస్టర్ ద్వారా మంజూరైన 104 చేనేత మగ్గాలు, మోటరైజ్డ్ జాకర్స్ లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు ,మండల తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, టిఆర్ఎస్ నాయకులు ఏస్.ఏ. రాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం...

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గోపాల కృష్ణ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని సోమవారం నిర్వాహకులు ముంత ,బజార్, ముంత బిచ్చన్న, ముంత వెంకటస్వామి, ముంత, పరమేష్, ముంత రజిని బాబు, ముంత, రాఘవేందర్, ముంత, యాదగిరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ప్రజలకు వరం

నవ తెలంగాణ- వీపనగండ్ల.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పుల్ పుల్గర్ చర్ల గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మి 33,500, బత్తుల సింధుజ 16,000, లక్ష్మీ దేవమ్మ 13000 బత్తుల శాంతమ్మ 9500 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి నఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు అధ్యక్షులు కోదండమ్, సింగిల్ విండో డైరెక్టర్ నాయకులు అప్ప రాళ్ల నరసింహ, నరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , గాలి అన్న బాసు వడ్డే తిరుపతయ్య, ఆరేళ్ల కృష్ణయ్య, పెద్ద బాలస్వామి, గోకారి, సున్నం విజయ్ , రాము, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగుల జీవితాలను రోడ్డు కీడ్చి న ప్రభుత్వం

నవతెలంగాణ వనపర్తి రూరల్



రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వలన రెండోసారి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రద్దుతో నిరుద్యోగుల జీవితాలు మరోసారి రోడ్డు కీడ్చి దని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ బాషా అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకేజీలతో పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిందని ఈ ఘనత కేసిఆర్ కి దక్కుతుందని ఈ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరిని ఆయన మండిపడ్డారు. గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 మరియు ఇతర ప్రశ్నాపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డుపాలు చేసిందని దీనికి గాను అనేకమంది ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం జరిగిందన్నారు. తిరిగి ఈ పరీక్షను రెండోసారి నిర్వహించారని ఈ పరీక్ష కూడా రద్దుకు కారణమైందని ఈ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్ ఇచ్చి అసెంటిఫిక్ గా పరీక్షలు నిర్వహించారని దీనికిగాను పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి కూడా ఈ పరీక్షను రద్దు చేశారని ఈ ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలని ఉద్దేశం లేదని ఎన్నికలు దగ్గరకొస్తున్న కారణంతో ఓడిపోతామని భయంతో ఓటు బ్యాంకు కోసం నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలకు కారణమవుతున్నారని మరి కొందరు పేపర్లు అమ్ముకోవడానికి ప్రయత్నించడం జరిగిందని ప్రశ్నా పత్రంలో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం ఏదో ఒకరకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగాల భర్తీని ఆపడం కోసం చేస్తున్న పనేనని ఆయన అన్నారు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ ఉన్నారని గతంలో పేపర్ లీకేజీ సంఘటనపై స్పందించని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిద్ర విడి నిరుద్యోగులకు ఏ విధంగా భరోసాను ఇస్తారో వెంటనే బహిర్గతంగా చెప్పాలని వారికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

జోగినిలకు భూమి ఇవ్వాలని వినతి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జోగినిలకు, భూమిలేని నిరుపేద వారికి భూమి కల్పించి ప్రభుత్వము ఆదుకోవాలని మండల తాసిల్దారు రాజు కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐఎంఎఫ్ ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వాకులు, వివిధ గ్రామాల జోగినిలు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- అంగన్వాడీల రాస్తారోకో..
- అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ నాయకులు
- మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు
- పాన్‌గల్ ల్లో బిక్షటన



నవతెలంగాణ వీపనగండ్ల

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి కార్యకర్తలు మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీల కనీస వేతనం 26,000 చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అధికారుల దృష్టికి ప్రజాప్రతిని దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని అయినా పరిష్కారం కావడం లేదన్నారు తమ సమస్యలు పరిష్కారం ఎవరికి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సుగుణ బాయ్, కమల,రాధా, ఎల్లమ్మ, రాజేశ్వరి, సుగుణ, పారిజాత, పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం అంగన్వాడీల సమ్మెలో భాగంగా బస్టాండ్ నుండి ర్యాలీగా గాంధీచౌక్ వరకు వచ్చి గాంధీ చౌక్ నందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్ రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ .ఏ.రాజు , అంగన్వాడి నాయకులు నాగేంద్రమ్మ, సంధ్య, మంజుల, మాట్లాడుతూ..ఈ నెల 11 నుండి సమ్మె అంగన్వాడీలు చేస్తున్నట్లు ప్రధానంగా అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. సెప్టెంబర్ 12న రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య డిమాండ్లను ప్రస్తావించలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, శారదా, పద్మ రాధా, రేణుక, పరిమళ ,చంద్రకళ, పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ తెలిపారు.మదనాపురం మండలములోని అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియూ అధ్వర్యంలో సోమవారం మానవ హారం నిర్వహించిన అంగన్వాడిలకు మండల కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.జీతం 26000లకు పెంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు.ప్రమాద భీమా కింద ఐదు లక్షలు కేటాయించి,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తూ డిమాండ్లు నెరవేరెంత వరకు పోరాడుతామని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగన్న,ప్రధాన కార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులువడ్డే కృష్ణ,ఓబిసిమండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్,నాయకులు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,గొల్ల బాబన్న,బాలస్వామి,కోటేశ్వర్ నాయకులు పాల్గొన్నారు.

పాన్గల్ : మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెలో భాగంగా బిక్షాటన కార్యక్రమం, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ సమ్మె లో ఉన్న సంఘాలతోటి చర్చలు జరిపి సమ్మె పరిష్కరించాలని, లేదంటే మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏమీ పరిష్కారం చేయకుండా, అన్ని పరిష్కారం చేశామని ఐసిడిఎస్ మంత్రి మాట్లాడటం అత్యంత దుర్మార్గం. మంత్రి గారే ఆగస్ట్ 18 న చర్చలు జరిపారు. నిర్దిష్టంగా కొన్నింటి పైన హామీలు ఇచ్చారు. అదే మంత్రి గారు ఆగస్ట్ 25 న ఇచ్చిన హామీలకు బిన్నంగా, మోసం చేస్తూ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సగానికి తగ్గించి ప్రకటన చేశారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని కప్పి పుచ్చి, అంగన్వాడీ ఉద్యోగులు న్యాయంగా చేస్తున్న సమ్మె పైన దాడి చేయడం సరైంది కాదు. అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రాన్ని అడుగుతుంటే, ఈ అంశాన్ని పక్కన బెట్టి కేంద్రం చుట్టూ తిప్పాలని చూడటం సరైంది కాదు. ఇత రాష్ట్రాల గురించి మాట్లాడే మంత్రి ముందు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ గురించి ఎందుకు మాట్లాడటం లేదనీ ప్రశ్నిస్తున్నారు.కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు శారద ,అలివేల,వరలక్ష్మి,మాధవి, అనురాధ, కల్పన, తిరుపతమ్మ బుజ్జమ్మ అమృత, రత్నమ్మ మండలంలోని అంగన్వాడి ఉద్యోగులు,పాల్గొన్నారు.



టీఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దు చేయాలని నిరసన



నవతెలంగాణ- వనపర్తి రూరల్

టిఎస్ పి ఎస్ సి బోర్డును రద్దు చేయాలని టీఎస్ పి ఎస్ చైర్మన్ రాజీనామా చేయాలని పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలని సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గణపురం కృష్ణ వనపర్తి అసెంబ్లీ ఇంచార్జి నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని టీఎస్ పి ఎస్ సీ గ్రూప్ వన్ పరీక్ష పేపర్ లీకేజ్ కు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని ఈ బోర్డ్ ను రద్దుచేసి కొత్త బోర్డును ఏర్పాటు చేసిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని అప్పటివరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకూడదని ఈ లీకేజ్ కు సంబంధించిన బాధ్యత చైర్మన్ జనార్దన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలన్నారు.

ఈ కేసును సిబిఐ కి అప్పగించాలని సిట్టింగ్ జడ్జి చె విచారణ జరిపించాలని నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మిద్దె మహేష్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్యం, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మండ్ల మైబూస్, ప్రధాన కార్యదర్శి గూడెం ఎల్ల స్వామి, వనపర్తి మండల అధ్యక్షుడు దండు రాజు పెద్దమందడి అధ్యక్షుడు కృష్ణ, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాంబాబు, మహిళా కన్వీనర్ బండారి సుజాత, కార్తీక్, బివిఎఫ్ జిల్లా కోకన్వీనర్ సుభాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం ఎస్సి రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ సాధనకై నవంబర్ 4 న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ నాయకులు కోరారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాముడు మాదిగ నాయకులు దేవని మహేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం పెబ్బేరు మండల కేంద్రంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో మాదిగ విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది నవంబర్ 4న మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు వారు మాట్లాడుతూ వర్గీకరణ ఆశయ సాధనలో అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని ప్రతి కళాశాల నుండి హాస్టల్ నుండి మాదిగ, విద్యార్థులు తరలిరావాలన్నారు. ప్రభుత్వం ఎన్నో ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్పున్నారే గానీ చేతల్లో చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. పది యేళ్ల దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి కూడా వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో



పెట్టకపోవడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీ ని మాదిగలతో పాటు ఇతర కులాల ప్రజలూ నమ్మరన్నారు.కనుక తక్షణమే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కీలక సమయంలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు . మాదిగల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వం మీద ఎస్సీ వర్గీకరణ కోసం ఒత్తిడీ తేవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ఆగస్టు చివరి వారంలో ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని, మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలేజ్ కమిటీ అధ్యక్షులు: మల్లికార్జున మాదిగ శిరీష మాదిగ ఉపాధ్యక్షులు అనిల్ మాదిగ , ప్రదీప్ మాదిగ అధికారప్రతినిధి శివ మాదిగ,మెగాన మాదిగప్రధానకార్యదర్శి అనిత మాదిగ , అనిత మాదిగ, శివశంకర్ మాదిగ ,కార్యదర్శి రాజేష్ మాదిగ, అక్షయ్ మాదిగ,కోశాధికారి భవాని మాదిగ ,ఎం.రాజు మాదిగ,కార్యవర్గ సభ్యులు కరుణాకర్ మాదిగ,చందు మాదిగ,. మహేష్ మాదిగ ,బి.ఉష మాదిగ , చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సర్పంచులు నిరసన



నవతెలంగాణ - పానగల్

గామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎల్ఐడి బిల్లులు వేసి అధికారులు సర్పంచ్ అప్పగించాలని, పెండింగ్ చెల్లించాలని పాన్గల్ మండలం సర్పంచులు డిమాండ్ చేశారు. సమస్యలపై జిల్లా కలెక్టర్ , జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు, బాల్య నాయక్ పానగల్ మండల సర్పంచులు అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల పండుగ గిరిజన వారోత్సవాలు చెరువు పండుగ కోసం ప్రతి గ్రామపంచాయతీ లక్ష రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పండుగకు కేవలం 15000 నుండి 25000 మాత్రమే అడ్వాన్స్ చెల్లించారు మిగతా డబ్బులు చెల్లించలేదన్నారు. ఈ విషయంపై మండల అధికారులు ప్రభుత్వంలో చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఒత్తిడి తీసుకురావడంతో మండల అధికారులు ఆదేశాల మేరకు లక్ష రూపాయలు ఖర్చు పెట్టిందన్నారు. సంబంధిత మండల అధికారులకు బిల్లులు సబ్మిట్ చేయడం జరిగింది మూడు నెలలు కావస్తున్నప్పటికీ ఒక్క పైసా కూడా ప్రభుత్వం చెల్లించలేదని వారు పేర్కొన్నారు వారంరోజులు చెల్లిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు హామీ దాటి రెండు నెలలు పూర్తయిన నేటికి చెల్లించకపోవడంతో సోమవారం రోజు ప్రజావాణిలో ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ కి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ కు ఇలాంటి స్పందన రాకపోవడంతో సర్పంచులు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు నిరసన దిగారు దీనితో జిల్లా పంచాయతీ అధికారి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు ఈ సమస్యల పైన చర్చించి సంబంధిత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తాం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ రంగనాయక్. గూడెం సర్పంచ్, వ , దౌత్ ఖాన్ పల్లి సర్పంచ్ విష్ణు తో పాటు అన్ని గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



24 లీటర్ల నాటు సారా పట్టివేత



అచ్చంపేట రూరల్ : నిషేధిత నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం అచ్చంపేట మండలం, పల్కపల్లి గ్రామంలో రూట్‌వాచ్ నిర్వహించుచుండగా ఉప్పునుంతల మండలం, దేవదారి కుంట గ్రామానికి చెందిన రామావత్ రేద్య అనే వ్యక్తి తన టీవీఎస్ మోపెడ్‌పై 24 లీటర్ల నిషేధిత నాటు సారాను తరలించుచుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మోపెడ్‌ను జప్తు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన నాటు సారాను కలిగి ఉన్న, తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, శిక్షలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఎవరు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, కానిస్టేబుల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు



కొల్లాపూర్ రూరల్ : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సుపరిపాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యేకే మా మద్దతు అంటూ కొల్లాపూర్ మండల పరిధిలోని లచ్చ నాయక్ తండాకు చెందిన జూపల్లి ప్రధాన అనుచరుడు బొడ్క నాయక్, రమేష్, రవి, గోపాల్, కిషన్, 10మంది యువకులు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఫ్లిప్ కార్ట్ పార్సిల్‌లో రాయి



కోడేరు : మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ అనే వ్యక్తి ఫ్లిప్ కార్ట్‌లో చిన్న మ్యూజిక్ బాక్స్‌లను బుక్ చేశాడు. అయితే సోమ వారం ఫ్లిప్ కార్ట్ నుంచి పార్సిల్ వచ్చింది. మహేష్ గౌడ్ పార్సిల్ ఓపెన్ చేసి చూడగా అందులో రాయి ఉన్నది. దీన్ని చూసి మహేష్ గౌడ్ మోసానికి గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఫ్లిప్ కార్ట్ కూడా ఇలాంటి మోసాలకు పాల్పడడం దారుణమని, ఎవరైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే నేరుగా షాపుల్లో కొనుగోలు చేయాలని బాధితుడు సూచించాడు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వంగూరు : మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిధుల నుండి రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను సోమవారం ప్రారంభించినట్లు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అవిటి నాగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌదర్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు మరికొన్ని ఉన్నాయని, త్వరలో వాటిని కూడా చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, తవిటి రేనయ్య, తవిటి ఆంజనేయులు, జోగు లక్ష్మయ్య, మేనుగొండ బాలరాజు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే



తెలకపల్లి : సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బొమ్మసాని నరసింహ మనవడు బొమ్మసాని విఘ్నేష్ అనారోగ్యానికి గురి కాగా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5లక్షల చెక్కు మంజూరయ్యింది. సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు బి.సత్యం, ఎంపీటీసీలు బి.రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు మాకం వెంకటేశ్వర్లు, బి.నరసింహ, బి.రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే




బల్మూరు : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మనపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదిక, రూ.45 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రూ.15లక్షలతో కల్వర్టు బ్రిడ్జి మరియు సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెనేపల్లి అరుణ, జెడ్పీటీసీ లక్ష్మీ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ నూనె నారాయణ, సర్పంచ్ తిరుపతి రావు, మాజీ ఎంపీపీ కరుణాకర్ రావు, నాయకులు చుక్కారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


జాతీయ క్రీడా పోటీలకు పెద్దపల్లి విద్యార్థి ఎంపిక

తెలకపల్లి : నాగర్‌కర్నూలు జిల్లాలో ఆదివారం తెలంగాణ ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్, విలియమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఖోఖో పోటీలలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపుగా 250 మంది క్రీడాకారులు పాల్గొనగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సౌత్ జోన్ ఖేలో ఇండియా సబ్ జూనియర్ క్రీడా పోటీలకు తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సందు విజయలక్ష్మి ఏడో తరగతి విద్యార్థిని ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. వచ్చే నెల తమిళనాడులో జరిగే సౌత్ జోన్ ఖేలో ఇండియా క్రీడలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విజయలక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మురళీ మోహన చార్యులు, బచ్చన్న, శ్రీనివాసులు, చాంద్‌పాషా, శేఖరయ్య, మల్లేష్ గౌడ్, లలిత, పీఈటీ భాస్కర్ అభినందించారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థిని ఆశీర్వదించారు.

కాంగ్రెస్ లోకి చేరికలు

ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో బీఆర్ఎస్ వైఖరి నచ్చక సోమవారం స్వయంగా తనంతతానే యువకులు ముందుకు వచ్చి మేము కాంగ్రెస్‌లోకి వస్తామని చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.









చెంచులకు కూరగాయల విత్తనాలు పంపిణీ



బల్మూరు : మండల కేంద్రం బల్మూరులోని చెంచు కాలనీలో అంబగిరి గ్రామంలో చెంచులకు కోనేరు సంస్థ ఆధ్వర్యంలో సోమ వారం కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బల్మూరు సర్పంచ్ శివశంకర్ మాట్లాడుతూ కోనేరు సంస్థ వారు 35 కుటుంబాలకు 10 రకాల కూరగాయల విత్తనాలు పంపిణీ చేయడం హర్షించదగిన విషయమన్నారు. సంస్థవారు అందిస్తున్న కూరగాయల విత్తనాలను మీరు సక్రమంగా సాగుచేసుకుని ఎక్కువగా కూరగాయలు తినేందుకు ప్రయత్నించాలన్నారు. మంచి ఆరోగ్యంగా, ఆర్థికంగా ఉండాలనే ఉదేశ్యంతో సంస్థవారు మీకు ఈ విత్తనాలను అందిస్తున్నారని తెలిపారు. కాబట్టి సంస్థ అందిస్తున్న అన్నిరకాల సహాయ సహకారాలను మీరు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పెద్దులు, శివయ్య, కాలనీ వాసులు నాయినపల్లి, మాశన్న, లింగమయ్య, వెంకటమ్మ ఉన్నారు.

ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం

కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



కందనూలు : తుది ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో తుది ఓటర్ జాబితా విడుదలకు ముందు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు, క్రాస్ చెక్ చేసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు వచ్చిన ఫారం-6, డిలిషన్, మార్పు, చేర్పులకు ఫారం-7,8ల్లో వచ్చిన 31,865 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓల ద్వారా పరిశీలించడమే కాకుండా ఏఈఆర్‌ఓ, ఈఆర్‌ఓ స్థాయిలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించామన్నారు. ఇప్పటివరకు 27,237 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన 4628 దరఖాస్తులను రానున్న రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల కమిషన్ ద్వారా ఓటరు జాబితాను 2018 నుంచి ఇప్పటి వరకు చేపట్టిన ఎస్-ఎస్ఆర్‌ల వారీగా క్రాస్‌చెక్ చేసుకోవటం, దివ్యంగులు, ట్రాన్స్ జెండర్‌లు, నూతన ఓటర్ల నమోదు గణాంకాలు ఏ విధంగా క్రాస్‌చెక్ చేసుకోవాలనేది పీపీటీ ద్వారా వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కలిగి ఉండే విధంగా చూసుకోవాలని, వాటిని ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు కావలసిన సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్, ఖర్చు పద్దుల నిర్వహణ కమిటీలు, సరిహద్దు చెక్ పోస్టల ఏర్పాటు తదితర అన్ని అంశాలపై ముందుగానే సన్నద్ధం కావాలని తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారితో పాటు అదనపు ఎన్నికల అధికారి సర్ఫారాజ్, రాష్ట్ర నోడల్ అధికారి లోకేష్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా నుండి అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, డీఈఓ గోవిందరాజులు, నోడల్ అధికారి వెంకటరమణ, స్వీప్ నోడల్ అధికారి రామ్మోహన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, సి -సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

◆ రెవిన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 160 వినతులను స్వీకరించారు. అందులో 112దరఖాస్తులు ధరణివి కాగా 48దరఖాస్తులు పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం వెంటనే చేయాలన్నారు. ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తహసిల్దార్లు ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. తహసిల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ఆర్డీవోలు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేఎల్ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, డీటీ బాలరాజ్, ఈడీఎం నరేష్, ఎస్ఐసీ హర్షద్, తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులకు రూ.26వేలు చెల్లించాలి



నవతెలంగాణ-తెలకపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరసన ధర్నా సోమవారం 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు జహీరా బేగం, అక్బరీ, సుకన్య, అలివేల, సువర్ణ, మైబమ్మ, రాములమ్మ, అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం



ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ నాయకులు మల్లేష్, వినోద్, మహేందర్, అనిల్ పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఖాళీ ఇస్తరాకులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ, జయప్రద, లీలావతి, మంజుల,



భారతి, మాణిక్య, పోచమ్మ, అలివేల, గంగమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

వంగూరు : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి.నారాయణ రావు, కేవీపీఎస్ జిల్లా నాయకులు జగన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకున్న సందర్భంగా అంగన్వాడీలకు వారు సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి శిరీష, మండల నాయకులు అలివేలమ్మ, అరుణమ్మ, ఉమారాణి, మంజుల, మమత, లక్ష్మమ్మ మాధవి, రేవతమ్మ, పద్మ, సూర్య అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



కోడేరు : సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సోమవారం తమ సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహతో పాటు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు పద్మ, శిరీష, స్వాతి పాల్గొన్నారు. అనంతరం ఆశా వర్కర్లకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

మాట తప్పిన ప్రభుత్వం మళ్లీ సమ్మెలోకి గ్రామపంచాయతీ కార్మికులు

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డీపీఓ కృష్ణకి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ దాదాపు తొమ్మిది మాసాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులకు పీఆర్సీ వర్తింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం పీఆర్సీ అమలు చేయకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 34 రోజులు నిరవధిక సమ్మె చేశారన్నారు. ఈ సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సంఘాల నాయకులతో కార్మికులతో రెండు దఫాలుగా చర్చలు జరిపి సమ్మె విరమించండి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట ఇచ్చి మాట నిలబెట్టుకోకుండా నా చేతుల్లో ఏమీ లేదని చెప్పడం మంత్రి యొక్క పదవికి అర్థం లేదన్నారు. చేతగాని మంత్రి సమస్యలు పరిష్కరించలేని మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 8,500 వేతనం ఇచ్చి గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంత వేతనం తీసుకుంటున్నాడో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించలేని మంత్రి పదవిలో కొనసాగడం అర్థరహితమన్నారు. అందులో భాగంగా కేవలం 1000 రూపాయల వేతనం పెంచి చేతులు దులుపుకోవడం కాదని 30శాతం పీఆర్సీ అమలు చేసి కనీస వేతన రూ.26వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలో ఒకే వేతనం అమలు చేయకుండా రకరకాల వేతనాలు 8500 ఇవ్వాల్సిన చోట 4000, 3000 వేతనాలు ఇస్తూ కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారన్నారు. మరొకవైపు మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులు ఏ పని చేయాలో తెలియక కార్మికులు గందరగోళంలో ఉన్నారన్నారు. మరొకవైపు కారోబార్, బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 30శాతం పీఆర్సీ అమలు చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, లేదంటే మాట తప్పిన ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో పాలన చేసే అధికారం లేదన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ రెండు నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు మరో సమర పోరాటానికి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు వెలిగొండ రాములు, ఈశ్వర్, రామకృష్ణ, స్వామి, బాలరాజు, బాలస్వామి, కొండయ్య, మహలక్ష్మీ, రాములు పాల్గొన్నారు



ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో కె.మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12 మంది ఫిర్యాదు దారులు వచ్చాయని తెలిపారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భూతగాదా గురించి ఫిర్యాదు 08, భార్య భర్తల గొడవలు 2, తగుచర్యకు న్యాయం గురించి 02 పిర్యాదుల వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

నవతెలంగాన-పదర



వాహనదారులు రోడ్లు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై తిరుపతిరెడ్డి హెచ్చరించారు. సోమ వారం మండల కేంద్రంలోని పదర-మద్దిమ డుగు రహదారులపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆర్సీ, ఇన్సూరెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. మద్యపానం తాగి వాహనాల నడుపుతే చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురిని ఎక్కించుకుంటే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్లు, జీపులులో స్పీకర్లు, సౌండ్ పరిమితి దాటి పెడితే వారిపై కఠిన చర్యలు తప్పన్నారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డువేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందర ఆశా వర్కర్లు సోమవారం ధర్నాకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శీను, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్యపాక హనుమంతు, ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి చెన్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేయిస్తుందని కనీస వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడి చేయిస్తుందన్నారు. పక్క రాష్ట్రంలో ఫిక్స్‌డు వేతనం ఉంటే తెలంగాణ రాష్ట్రంలో పారితోషకం ఇస్తుందని, ఆ పారితోషకం ఏ మూలకు సరిపోవడంలేదని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వరలక్ష్మి, కృష్ణవేణి, పార్వతి, శశికళ పాల్గొన్నారు.

ఊరుకొండ : ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతాలలో వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18వేలు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో నిరవధిక సమ్మె చేపట్టారు. నిరవధిక సమ్మెలో ప్రధానంగా ఆశా వర్కర్స్‌కు ఫిక్స్‌డు వేతనం 18వేలు నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్లను కోరారు. మొదటిరోజు గ్రామపంచాయతీ వర్కర్స్ ఆశ వర్కర్స్ సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద, భాగ్య, అమృత, వెంకటమ్మ పుష్ప, బాలమణి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పరశురాములు, కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

కందనూరు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్యరంగంలో దాదాపుగా 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న 28వేల మంది ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. సమ్మెను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చంద్రకళ, సువర్ణ, లక్ష్మి, శకుంతల, జయశ్రీ, అమీనా, శివమ్మ, నాగలక్ష్మి, గౌరమ్మ శోభ, అలివేల, కృష్ణవేణి, వసంత, భాగ్యమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేట : ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ అచ్చంపేట ఇన్చార్జి డాక్టర్ ముపతయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం అమ్రాబాద్ ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆశా వర్కర్లు పనులు బందు చేసి నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు అమీనా, పద్మ , నారమ్మ , బాలకృష్ణ, భాగ్య, చంద్రకళ, రాజ్యలక్ష్మి , ఇందిరమ్మ అంజన, శోభ, అనిత, కృష్ణమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లచే రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుం దని సీఐటీయూ మండల నాయకులు శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు లక్ష్మి, జయమ్మ, విజయ, రాధ, మంజుల, సైదమ్మ, విజయ, భారతి పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో సోమవారం ఆశ వర్కర్లు నిరసన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ హాజరై మాట్లాడారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలన్నారు. అలాగే ప్రమాద బీమా రూ.5లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలన్నారు.



అదేవిధంగా కేంద్రం చెల్లించిన కారోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

వంగూరు : గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవ అందిస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె జగన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సోమవారం సమ్మెలో కూర్చున్న ఆశా వర్కర్లకు వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సుమతమ్మ, సహాయ కార్యదర్శి సూర్యకళ, అలివేలమ్మ, ప్రియాంక, లక్ష్మమ్మ పద్మ స్వాతి, జ్యోతి, తిరుపతమ్మ, మహేశ్వరి, వసంత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మండల గౌరవ అధ్యక్షులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు పుష్ప, స్వప్న, భారతి, కురువమ్మ, కళావతి, లక్ష్మమ్మ, చంద్రకళ, శ్రీలత, వరలక్ష్మి, కురవమ్మ పాల్గొన్నారు.

వెల్దండ : వైద్య ఆరోగ్యశాఖలో ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ కార్మికుల సంఘం నాయకురాలు స్వప్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులులు ప్రభుత్వాన్ని కోరారు. ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బస్టాండ్ ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెలో భాగంగా దీక్షలలో కూర్చుని తమ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు మమత, లక్ష్మమ్మ, సుజాత, వెన్నెల, హరిబాయి, అంజమ్మ, బాలమణి, దేవమ్మ, రోజా, భారతమ్మ, అనిత పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



జోగులాంబ గద్వాల : ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) అపూర్వ చౌహాన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నూతన ఐడీఓసీ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ధరణి సమస్యలపై, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్లపై మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 14 దరఖాస్తులు, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రజా ఫిర్యాదులన్నింటిని సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరామయ్యేలాచూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతిఒక్కరికి దరఖాస్తుపై సంబంధిత అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పిర్యాదుపై వెంటనే చర్యలు చేపట్టాలి : ఎస్పీ

జోగులాంబ గద్వాల్ : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదు పై త్వరి తగతిన విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, అలాగే సివిల్ వివాదాలు పోలీస్ స్టేషన్‌లలో పరిష్కరించబడవు అనే విషయాన్నీ పిర్యాదులకు తెలియజేయాలని ఎస్పీ కె.సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన 6 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విన్న ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా వైర్లెస్ సెట్లోలో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలన్నారు. సునిశితమైన అంశాలకు సంబంధించిన పిర్యాదుల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, సివిల్ వివాదాలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు పిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు.

అంగన్వాడీల మానవహారం



జోగులాంబ గద్వాల : అంగనవాడి టీచర్లకు, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు 10లక్షలు, అయకు అయిదు లక్షలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడివిటీ చెల్లించాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించి, వేతనంలో సగము పెన్షన్‌గా ఇవ్వాలని 15వ రోజు సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ, నర్మద, ఫరీదా, సలోమి, అరుణ్, జ్యోతి, శిరీష, ఈశ్వరమ్మ సోమేశ్వరి, శాంతమ్మ, పుష్ప, సుమలత పాల్గొన్నారు.

మూడు నెలల నుంచి వాచర్లకు అందని సొమ్ము

ఉండవల్లి : హరితహారం కింద నాటిన మొక్కలను రక్షణ బాధ్యతలు వాచర్లు తీసుకొని కాపాడుతున్నారు. మూడు నెలలు పనిచేసిన వాచర్ల కూలి డబ్బులు ఇవ్వడంలేదని వాచర్ల కుటుంబాలు గడవక ఇబ్బందుల పాలవుతున్నట్లు వారు తెలిపారు. వాచారు 500 మొక్కలను బాధ్యత తీసుకొని పశువులు, గొర్రెలు, ఇతర వాటి నుంచి రక్షించేందుకు అహర్నిశలు శ్రమించిన మూడు నెలల నుంచి డబ్బులు అందకపోవడంతో కుటుంబాలు పస్తులతో గడుపుతున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు. మండలంలోని 141మంది వాచర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దసరా పండుగ సమీపిస్తున్నందున చేతులో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో రెక్క ఆడితేనే డొక్క నిండే దీనస్థితిలో కుటుంబాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్న అధికారులు ప్రభుత్వం స్పందించి వాచర్ల వెంటనే డబ్బులు మంజూరు చేయాలని వారు కోరారు. వాచారు ఆనందరావు మాట్లాడుతూ మండలంలోని మేడిపాడు గ్రామం మూడు నెలల నుంచి పని చేస్తున్న డబ్బులు ఇవ్వడంలేదన్నారు. కుటుంబ గడపడం కష్టంగా మారిందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే వాచర్లకు డబ్బులు ఖాతాలో జమ చేయాలని వారు కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

గట్టు : మండల పరిధిలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు 70మంది కాంగ్రెస్ నాయకులు గట్టు సత్యనారాయణ, కృష్ణమూర్తి బ్రదర్స్ అధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఉప్పరి గోవింద్, అంబేద్కర్, బెల్లం వీరేష్, ఇషాక్, యాదగిరి, తిరుమల్, వీరేష్, ఉప్పరి ఉరుకుంద, రంగస్వామి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి ఉన్నారు.

28 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలని కొత్త మెనుకు బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లులు తక్షణ విడుదల చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 28 నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో సమ్మె నోటీసు తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్న వేతనంతో పాటు అదనంగా 2000 పెంచుతున్నట్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇప్పటివరకు పాతవి లేక కొత్తవి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, అలాగే అలాగే కిరాణంలో లక్షల రూపాయలు బిల్లులు బకాయిలు ఉన్నాయని, బిల్లులు చెల్లించకపోవడంతో కొత్తగా కిరాణం సరుకులు ఇవ్వకపోవడంతో ఏజెన్సీలు నడపలేక మూతలు పడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఐటి మండల కార్యదర్శి ఎం విజయ గౌడ్ సరోజనమ్మ జయమ్మ యాదమ్మ కృష్ణమ్మ పార్వతమ్మ జయలక్ష్మి పాల్గొన్నారు.

తాడూరు : పెండింగ్ బిల్లులు చెల్లించే ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయం ముందు వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, రాజేశ్వరి తిరుపతమ్మ విజయలక్ష్మి అలివేలమ్మ చిట్టెమ్మ గౌరమ్మ భాగ్యమ్మ లక్ష్మి వెంకటమ్మ నరసమ్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు అండ బీఆర్ఎస్ ప్రభుత్వం

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలోని క్రోవత్తు దారులంతా ఆర్థికంగా ఎదగా లన్నది బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని జొన్నలబోగుడ సర్పంచ్ ఇందిర రవినాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నలబోగుడ గ్రామంలో బిసి కుల వృత్తిదారులకు ఎంపికైన లబ్ధిదారులకు ఆవుల రాముడు వడ్డే వెంకటస్వామి వడ్ల నరేష్ ఆచారి లకు గ్రామ సర్పంచ్ ఇందిర రవి నాయక్ ప్రభుత్వ నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులనే నమ్ముకొని జీవించే వారికి వారిని ప్రోత్సహించి, ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతోనే ఏలాంటి సెక్యూరిటీ లేకుండా ఉచితంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించే ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఇందిర రవి నాయక్ అన్నారు.కార్యక్రమంలో గోపాల్, లింగస్వామిగౌడ్, బిసినాయకులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కోడేరు : మండల పరిధిలోని రేకులపల్లి గ్రామ శివారులో గల డీ8 కాలువలో జమ్ము పేరుకుపోవడంతో రైతులకు సరిగా సాగు నీరు అందడం లేదని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్ మరియు రేకులపల్లి సర్పంచ్ లాల్ సింగ్ చరవాణిలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వెంటనే స్పందించి జెసిబి సహాయంతో జమ్మును తొలగించే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పానగల్ మండలం మరియు రేకులపల్లి గ్రామాల రైతులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, వైస్ చైర్మన్ శివ, విండో డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ వాళ్ళ మాటలను ప్రజలు నమ్మరు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడూరు

కాంగ్రెస్ వాళ్ళ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తుమ్మల సుగర్ ఇంద్రకల్ ఎట్టిదారి పల్లి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి చోటు చేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అనేక ఇబ్బందులను ఎదుర్కొని రోడ్లు లేక మంచినీరు లేక సాగునీరు లేక రైతులకు సకాలంలో ఎరువులు అందక కరెంటు కోతలు నీటిని అధిగమించి స్వరాష్ట్రంలో సుఖంగా ఉన్నామని అన్నారు కాంగ్రెస్ వాళ్ల కల్లి బొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు ఆయన పాదయాత్రకు ప్రజలు బోనాలతో ఊరేగింపులతో డప్పులతో స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా సాగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ అనిల్ రెడ్డి తిరుపతి రెడ్డి మంగి విజయ్ బాల వెంకటయ్య ఎర్రోళ్ల రాజు పరశురాములు లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

ఆశాలకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని గత సంవత్సర కాలంగా ధర్నాలు, రిలే దీక్షలు రకరకాల పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన గాని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపక పోగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి.నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిలేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నామని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించి



సమస్యల పరిష్కారం కొరకు యూనియన్‌తో చర్చలు జరపాలని సోమవారం గద్వాల మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారతోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డు వేతనం నిర్ణయిం చాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు ఇవ్వాలని, ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, పారతోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించకూడదని, టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు చెల్లించాలన్నారు. 32 రకాల రిజిస్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలి, ఆశలకు ప్రస్తుత సెలవుల పైన సర్క్యులర్‌ను వెంటనే జారీచేయాలి, ఆశలకు పి.ఎఫ్, ఐ.ఎఫ్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

అలంపూర్ : ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని అలంపూర్ ఎంపిడిఓ కార్యాలయం ముందు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ



కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో ఆశ వర్కర్లు 28 వేల మంది హెల్త్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అదనపు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఆశ వర్కర్ల మండల కార్యదర్శి నాగేశ్వరమ్మ, పద్మావతి, చంద్రకళ, బీసమ్మ, రేణుక, మేరీ, నాగమణి, లలితమ్మ, నాగమణి పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్ద పీట : ఎమ్మెల్యే

గ్రామీణ ప్రాంతాలలోని కీలకమైన పాత్ర ఆర్‌ఎంపీ డాక్టర్లదే

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ఆర్ఎంపీ పీఎంపీ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆగిపోయిన గవర్నమెంట్ ట్రైనింగ్ క్లాసులు విషయాలపై చర్చ ఆర్ఎంపీ , పీఎంపీ డాక్టర్లు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల సమస్యలను, ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆర్ఎంపీ డాక్టర్లు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఆర్ఎంపీ డాక్టర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు వైద్యము అందిస్తున్నాం. గతంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే సహకారంతో గద్వాల నియోజకవర్గం గ్రామాలలో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ వారికి ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజా ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించి అనుకోని సందర్భాలలో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అన్ని విధాలుగా ఆర్ఎంపి డాక్టర్లకు ఎమ్మెల్యే అండగా నిలిచారు. ఆదేవిధంగా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంతో దృష్టికి ఆరోగ్యశాఖ మంత్రికి దిష్టికి ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల సమస్యలను తీసుకువెళ్లి గవర్నమెంట్ ట్రైనింగ్ క్లాసులు త్వరగా పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే



మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో సామాన్య మానవులకు ఏ చిన్న ఆపద వచ్చిన ముందుగా గుర్తుకొచ్చిన వ్యక్తి ఆర్ఎంపీ డాక్టర్. ప్రజలకు మెరుగైన ప్రథమ చికిత్సలు చేసి వారికి ఎక్కువ ఇబ్బందిగా ఉంటే ప్రభుత్వ ఆస్పత్రులకు పంపించేవారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ పేద ప్రజల ప్రాణాలు కాపాడుతూ డాక్టర్ దేవుడు రూపంలో వారికి సహాయం చేస్తూ వైద్యపరంగా వారికి అన్ని విధాలుగా అండగానిలించిందన్నారు. నేను ఇప్పటికి ఏ చిన్న సమస్య వచ్చినా ముందుగా ఆర్ఎంపీ డాక్టర్ల సలహా సూచనలు పాటించి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సారధ్యంలో రాష్ట్రంలో అన్ని విధాలుగా వైద్యరంగం ప్రజలకు అందుబాటులో వచ్చారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండడం జరుగుతుంది. ప్రైవేట్ ద్రవకానాలు వద్దు ప్రభుత్వ దౌఖానాలకు ముద్దు అంటూ మారిన పరిస్థితి నేడు మనము ప్రభుత్వాసుపత్రిలో చూస్తున్నాం. గతంలో ఓపీలు 100 మాత్రమే ఉండేది కానీ నేడు 700 వరకు ఓపీలు కొనసాగుతున్నాయి. మధ్యాహ్న ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్ ను రేడియాలజీ, హబ్ ల్యాబ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన పరికరాలు కూడా ఆధునీకరమైన పరికరాలు గద్వాల ప్రభుత్వాసుపత్రిలో ఉన్నాయి. ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వైద్య అవసరాలకు వెళ్లే పరిస్థితి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరికరాలను వైద్యులను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి నర్సింగ్ మెడికల్ సంబంధించిన చదువులు నర్సింగ్ కాలేజీ మంజూరు చేయడం జరిగింది. రెండు సంవత్సరాలు పూర్తి అయినది. మెడికల్ కాలేజీ కూడా గద్వాల ప్రాంతానికి మంజూరు కావడం జరిగింది భవిష్యత్తులో అన్ని రంగులతో అన్ని రకాల వైద్య రంగాలతో ఆధునీకరమైన ప్రైవేట్ ఆసుపత్రిలో దీటుగా మెడికల్ కాలేజీ పూర్తి చేయడం జరుగుతుంది ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఇక్కడనే చదువుకొని గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య అందించే విధంగా వైద్యరంగం మరింత బలోపేతం చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుంది. 300 పడకల ఆసుపత్రి కూడా గద్వాల నియోజకవర్గంలో పనులు కొనసాగుతున్న త్వరలో పూర్తి తీసుకుని ప్రజలకు అందుబాటులోకి రావడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఆర్.ఎం.పి పీ.ఎం పీ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నమెంట్‌లో ట్రైనింగ్ క్లాసులను విషయాని ముఖ్యమంత్రి గారి దృష్టికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు వారి దృష్టికి త్వరలోనే తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ఎంపీపీ విజయ్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ఎంపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షుడు మురళి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి హుస్సేన్, ఆర్ఎంపీ డాక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

ఆలూరు గ్రామాభివృద్ధి చేయని నాయకులకు బుద్ధి చెప్పాలి



గట్టు : ఆలూరు గ్రామాభివృద్ధి చేయని నాయకులకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ తాలూకా కో-ఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ అన్నారు. సోమవారం గట్టు మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో తిరగబడదాం తరిమి కోడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ తాలూకా కో-ఆర్డినేటర్ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ హాజరై కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియామ్మ కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి అధికారం కట్టా పెటాల్సిన అవసరం ప్రతి ఒక కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో గట్టు ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చి దిద్దాడనికి నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మించి ఎడారిగా ఉన్న పొలాలను పంటపొలాలు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఆలూరు గ్రామ అభివృద్ధి కోసం ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో ఇక్కడి ప్రజలందరి తెలుసాన్ని, ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం ఇప్పుడు రానున్న ఎన్నికలలో ఓటు హక్కు చైతన్యం గద్వాలలో తీసుకుని వస్తారని నన్ను ఆదరిస్తున్న ప్రజలపై నమ్మకం ఉందని, కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీలో విజయం సాధించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా తో 15000 రైతులు, కౌలు రైతులకు,12000 వ్యవసాయ కూలీలకు,వరి పంటకు 500 రూపాయల బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు, ఉద్యమకారులకు 250చ.గ ఇంటి స్థలం, యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలోని తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, చేయూత క్రింద నెలకు 4000. పింఛను 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి,వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఆలూరు రవి,ఆంజనేయులు, మాజీ ఎంపిటీసి తిమ్మప్ప,వార్డ్ మెంబర్ కృష్ణ, అంజి,రాఘు, గౌస్, మా భాషా, తుమ్మలచెరువు ఎంపిటీసి నరిసింహులు, గోర్లఖాన్ దొడ్డి వీరన్న, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, మాచర్ల లక్ష్మణ్, పెద్దపల్లి శివ, మల్లాపురం నరేష్, తిరుమలేష్, బజారన్న, శేఖర్ గౌడ్, రమేష్, వసంత్, అశోక్, బోయ తిమ్మప్ప, అంబన్న, మర్రెప్ప, నల్లారెడ్డి ఉన్నారు..



బీఆర్ఎస్‌లో చేరికలు..

గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని ఇందువాసి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్వ లింగన్న, కుండ పెద్ద లింగన్న, కుర్వ పెద్ద బలప్ప, వెంకటేష్, గజ్జి చిన్న వీరేష్ , కుర్వ చిన్న భిమేష్ వీరితో పాటు మరికొంత మంది ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుచుటకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇందువాసి గ్రామ బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక. సందుల రామయ్య, సందుల మల్లయ్య, దొంగ రామన్న, రమేష్, ముకి లింగన్న, చిన్న ఉలిగప్ప, అంజనేయులు, కోతి హనుమంతు, ఎలుక రమేష్, వంకాయల జమ్మన్న, కుర్వ ఓసురు, కుర్వ యాగ్రన్న, రైలు వసురు, డోలు లింగన్న, వెంకట రాములు, కుర్వ నాగేష్, చిన్న కర్రెవల్ల బాలప్ప, కె విజయ్, కె కర్రెప్ప, కే ఆంజనేయులు, మల్లయ్య, కె పెద్ద వీరెష్, మనుకింద బసప్ప, యరిగెర నగేష్, రెడ్డి రమేష్, కె సిద్దప్ప, రామలింగడు, డిజల భిమేశ్, దొడ్డి కిస్టన్న వీరితో పాటు 80 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు వారికి ఎమ్మెల్యే గులాబీ కాడవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒక సారి సీఎం కెసిఆర్ ని, నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగులకు సంక్షేమ ఫలాలు..

వెల్దండ : దేశంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితేనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తాయని సిడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని రాఘయి పల్లి , పెద్దాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వంశీచంద్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలో వినాయక మండపాలలో వంశీచంద్రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ , కిసాన్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు హమీద్ , పాండు నాయక్ , జన కాంగ్రెస్ నాయకులు శేఖర్ , శ్రీనివాస్ యాదవ్, కొండల్ యాదవ్, పుల్లయ్య , అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి ఒక్కరూ ఎంత సంపాదించింది అన్నది కాదు అని ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకొని సేవా కార్యక్రమాలు చేసినప్పుడే గుర్తింపు వస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. సోమవారం మండల మండల పరిధిలోని పెద్దకారుపాముల, వెన్న చర్ల గ్రామాలలో కొలువుదీరిన గణనాథులకు పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు పాల్గొని పూజలు చేశారు. అనంతరం గణనాథులను నెలకొల్పిన కమిటీ సభ్యులు వీరిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వెన్న చర్ల ఎంపిటిసి రవికుమార్, భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, విజయ గౌడ్, దొండా శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

అనంత అల్లోజీ మరణానికి రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి భాధ్యత

మానవ హక్కుల వేదిక, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
డా. ఎస్.తిరుపతయ్య

కందనూలు : అనంత అల్లోజీ మరణానికి రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి భాధ్యత వహించాలని మానవ హక్కుల వేదిక, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.తిరుపతయ్య అన్నారు. సోమవారం వారు అల్లోజీ కుటుంబాన్ని మానవ హక్కుల వేదిక ముగ్గురు సభ్యుల బృందం కలిసి విచారించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అవుతున్న వట్టెం రిజర్వాయర్ కోసమని కుమ్మెర గ్రామ నివాసి, ముదిరాజ్ కులస్తుడైన 41 సంవత్సరాల అనంత అల్లోజీ కుటుంబం నుండి ప్రాజెక్టుకు అవసరం లేకపోయినా పందొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిని వివాదాస్పద పద్ధతిలో ప్రభుత్వం, మెగా కన్స్ట్రక్షన్స్ కంపెనీలు దౌర్జన్యంగా హస్తగతం చేసుకోవాలని ప్రయత్నించిన ఫలితంగానే అనంత అల్లోజీ మరణించాడు. ఈనెల 12వ తారీకున అల్లోజీ కలుపు మందు తాగి 13వ తారీఖున నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. మరణానికి ముందు ఆసుపత్రిలో తన ఆత్మహత్యకు ప్రభుత్వమూ, కంపెనీ అధికారులే కారణమని చెప్పాడు. అల్లోజీ కుటుంబాన్ని మానవ హక్కుల వేదిక ముగ్గురు సభ్యుల బృందం కలిసి విచారించింది.అల్లోజీ తల్లి గారైన అనంత లక్ష్మిదేవమ్మ, ఆమె నలుగురు కొడుకులకూ కలిసి కుమ్మెర గ్రామ శివారులో మొత్తం 19 ఎకరాల పట్టా భూమి ఉంది. 2015లో వట్టెం రిజర్వాయర్ నిర్మాణానికి కుమ్మెర గ్రామం నుండి 238 ఎకరాల పట్టా భూమిని రైతుల నుండి సేకరించారు. ఒక్కో ఎకరానికి అసైన్డ్ భూమికి మూడున్నర లక్షల చొప్పున, స్వంత పట్టా భూములకు నాలుగున్నర నుండి ఐదున్నర లక్షల రూపాయల చొప్పున ఇచ్చి ప్రభుత్వం సేకరించింది. అప్పుడు అల్లోజీ కుటుంబ భూమి నుండి 10గుంటలు అవసరమని 80,000 రూపాయలు ఇచ్చి ప్రభుత్వం తీసుకుంది. ఆ తరువాత 2016 లో అల్లోజీ కుటుంబాల మొత్తం 19 ఎకరాల భూమి కూడా కావాలని ఎకరానికి నాలుగున్నర లక్షల రూపాయల చొప్పున చెల్లిస్తూ స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించారు. కనీసం ఎకారాకి ఐదున్నర లక్షల చొప్పున అయినా కట్టించాలని అల్లోజీ కుటుంబం పట్టు పట్టింది. 2016 లోనే స్థానిక శాసన సభ్యున్నీ, ఇతర రాజకీయ నాయకులనూ కలిసి వేడుకున్నారు. అయిదున్నర లక్షలైనా ఇచ్చేదాకా తమ భూమి ఇచ్చేది లేదని ప్రతిఘటించారు. అప్పటి నుండే స్థానిక ఆర్డీఓ, కలెక్టర్లకు అర్జీలతో పాటు, వారి నోటీసులకు జవాబులు ఇస్తూ వారి చుట్టూ తిరుగుతున్నారు. అయినా తమ భూమి పోతోందని మనస్తాపం చెందిన అల్లోజీ తమ్ముడు మల్లేష్ 2017లో ఆత్మహత్య చేసుకున్నాడు. మిగిలిన కుటుంబ సభ్యులు 2019లో మంత్రి నిరంజన్ రెడ్డిని కలిసి లిఖిత పూర్వకంగా వినతి పత్రం కూడా ఇచ్చారు. భూమి పోతున్నది, పరిహారం రాలేదు, రాజకీయ నాయకులకు పట్టింపు లేదు. కోర్టు కూడా న్యాయం చేయలేదు. ప్రాజెక్టు దగ్గరికి తమ భూమి ఆనవాళ్లైనా



చూసుకుందామని గ్రామస్తులెవరైనా వెళ్తే తిట్టి పంపించే ఇంజనీరు దామోదర్ రెడ్డి, మేఘా కంపనీ అధికారి ప్రేమ్ కుమార్ ఇక అల్లోజీ కుటుంబ సభ్యులు చేనుకాడికి వెళ్తే మరింత అసభ్య భాషలో తిడుతున్నారు. తన తమ్ముడు పోరాడకుండా, తాను పోరాడి కూడా జీవితంలో ఓడి పోయానని భావించిన అల్లోజీ జీవితం చాలించుకున్నాడు. ' అపర భగరథుని ' భూసేకరణ యజ్ఞానికి అల్లోజీ తల్లి లక్ష్మీ దేవమ్మ ఇద్దరు కొడుకులను పోగొట్టుకుంది. అల్లోజీ ఇద్దరు పిల్లలు చిన్నాన్న పిల్లాల్లాగే తండ్రి లేని వారయ్యారు. భార్య అంజనమ్మ బ్రతుకు సరేసరి. రాష్ట్ర అభివృద్ధి పేరుమీద జరుగుతున్న భూసేకరణలో నిర్వాసితుల పట్ల ప్రభుత్వం, అధికారులూ ఎంత క్రూరంగా వ్యవహరిస్తున్నారో, సామాన్యుల ఆస్తులు, గౌరవ, మర్యాదల పట్ల ఎంత లెక్కలేని తనంతో ప్రవర్తిస్తున్నారో అల్లోజీ తమ్ముడు మల్లేశ్, ఇప్పుడు అల్లోజీ మరణాలే తాజా సాక్షాలు. కుమ్మెర గ్రామానికే చెందిన కురుమ కులస్తుడైన మేకల కృష్ణయ్య అనే నలభై సంవత్సరాల ముగ్గురు బిడ్డల తండ్రి ప్రాజెక్టుకు భూమి ఇవ్వకుండా ఎదురు తిరుగుతున్నాడని మేఘా కంపనీ సిబ్బందే హత్య చేశారని అతని కుటుంబ సభ్యులే కాక గ్రామస్థులంతా ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క ప్రాజెక్టుకు భూసేకరణలో ఇలా కొన్ని పదుల మంది చనిపోతున్నారు. కొన్ని వేల కుటుంబాలు శరణార్థుల్లాగా తయారవుతున్నారు. ఈ మరణాలకూ, పేద వాళ్ళు మరింత పేద వాళ్ళుగా మారే పరిణామాలకు ప్రభుత్వమే పూర్తిగా భాధ్యత వహించాలి. ఇది ఎంత మాత్రం క్షమార్హమైన భూ సేకరణ విధానం కాదు. అనంత అల్లోజీ మరణాన్ని ప్రభుత్వం, కంపెనీ అధికారులు పురికొల్పిన ఆత్మహత్యగా కేసుగా నమోదు చేసి, విచారణ జరపాలి. మృతుని కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. అల్లోజీ కుటుంబాల భూమిలో ప్రాజెక్టుకు అవసరమైన ఐదు ఎకరాలు మినహా మిగతా భూమిని తక్షణమే విడుదల చేయాలి. ఆ అయిదు ఎకరాలకు కూడా ప్రస్తుతం గ్రామంలో నడిచే వాస్తవ మార్కెట్టు రేటు ఎకరానికి ఇరవై లక్షల రూపాయల చొప్పున కట్టించాలని కోరారు. అల్లోజీ కుటుంబాన్నీ కలిసిన బృందంలో మానవ హక్కుల వేదిక బాధ్యులు డా ఎస్.తిరుపతయ్య, బొల్లి ఆధం రాజు, పాలమూరు అధ్యయన వేదిక సభ్యులు చింతపల్లి అశోక్ ఉన్నారు.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



నవ తెలంగాణ ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్సీడీ సేవలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ ను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ హబీబ్ స్టాఫ్ నర్స్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జైన గురువు జన్మ దినోత్సవం

నవ తెలంగాణ- క్రిష్ణా



జైన జగద్గురు విజయరాజ్ తిలక్ సూరజీ గురువుల 101వ జన్మదినోత్సవాన్ని జైన మతస్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కున్సి గ్రామంలో వెలసిన జైన మందిరంలో జైనధర్మ మతస్తులు మరియు గ్రామస్తులు కలిసి గురు ఆశీర్వచనము తీసుకున్నారు. తదనంతరం జగద్గురు బోధిస్తూ మనిషి పుట్టిన తర్వాత ప్రాణి హింస చేయరాదని అహంకారము, ద్వేషం, దురాలోచనలతో దూరం ఉండాలని అప్పుడే మనిషి విజయం సాధిస్తాడాని ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో జైన గురువు బాలముని గురుదేవ్, శరణ్ కుమార్ దొఖ, శివరాజ సహుకర, సిద్ధప్ప మాస్టర్, రామచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలివ్వాలి

- సీఐటీయూ నాయకులు

నవ తెలంగాణ- నర్వ

ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం18వేలకు పెంచాలని సీఐటీయూ నారాయణపేట జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు .వెంకట్రామి రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 వేలు నిర్ణయించి అమలు చేసి ఆశాలను ఆదుకోవాలని అన్నారు. పారితోషకం పేరుతో ప్రభుత్వం ఆశలను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని విమర్శించారు దాదాపు 24 గంటల పాటు శ్రమిస్తున్న ఆశలకు కనీస వేతనం అంటూ నిర్ణయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.కరోనా సమయంలో తమ ప్రాణాలను తమ కుటుంబ ప్రాణాలను పనంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఎంతో శ్రమించారనీ గుర్తుచేశారు ప్రమాదకరమైన టీబీ, స్పూటమ్ డబ్బాలను ఆశల చేత మోపించొద్దని, పారితోకంతో సంబంధం లేని పనులను అప్పజెప్పొద్దని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యరంగమును ప్రైవేటుపరం చేయొద్దని ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని వైద్యాన్ని వ్యాపారంగా మార్చవద్దని అది సేవారంగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నట్టుగా ఉచిత సేవలు మరింత అందించే విధంగా ఉండాలనీ అన్నారు. ఆశలకు రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎం ఆర్ ఓ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ బాల్ రాజ్ సార్ గారికీ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే ఎం. మహేందర్ ఆశా వర్కర్స్ మండల అధ్యక్షరాలు పద్మ, కార్యదర్శి కే.అంజమ్మ లు ఆశా వర్కర్స్ యూనియన్ కోషాధికారి ఆశాబీన్, శివలింగమ్మ లక్ష్మి, అంజమ్మ లలిత, జయమ్మ, వరలక్ష్మి, లావణ్య, ప్రేమిల, జ్యోతి,మనెమ్మ, పద్మమ్మ, బీమమ్మ పాల్గొన్నారు.

మగనూర్ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మొదటి రోజు సమ్మెలో భాగంగా తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ పి.ఆంజనేయులు మాట్లాడుతూ ఆశ వర్కర్ల కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని పారితోషకం కాదు ఫిక్స్ వేతనం ఫిక్స్ వేతనం కావాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మట్టి ఖర్చులు 50 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత ప్రభుత్వం ఉద్యోగస్తులుగా గుర్తించాలని పారితోషకం మాకొద్దు ఫిక్స్ వేత్తనం కావాలని అన్నారు ఆశాలు కరోనా టైంలో వాళ్ల ప్రాణాలు తెగించి ప్రజలను కాపాడి రాష్ట్రంలో అత్యధికంగా మరణాల సంఖ్య తగ్గించిన ఘనత ఆశలదని ఉన్నారు ఆశాలు చేస్తున్నటువంటి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు ఇప్పటికే చాలామంది ఆశ లు పని ఒత్తిడి పెరిగి పని ప్రదేశాల్లో చనిపోతున్నారు వారికి ప్రభుత్వం నుండి ఏమాత్రం సహకారం లభించడం లేదు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వారిని గుర్తించి ఫిక్స్ వేతనం ఇవ్వాలని చనిపోయేన వాళ్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు తహసీల్దార్ అమీర్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, మాగనూరు మండల అధ్యక్షురాలు శాంతమ్మ, రేణుక, పద్మమ్మ, వెంకటమ్మ, అనురాధ, శృతి, పారిజాత, అనిత, పార్వతమ్మ, పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారము ఆశ కార్యకర్తల ఇరవధిక సమ్మె కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు కాశప్ప, కృష్ణయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ వివిధ గ్రామాల్లో ప్రభుత్వ





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు నెలల నుండి చేపట్టిన ఆందోళన కార్యక్రమములో భాగంగా సోమవారము, మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు సమ్మె కార్యక్రమం నిర్వహించారు . కరోణ సమయంలో ఆశలు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసి ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని,అట్టి ప్రాణాలు కోల్పోయిన ఆశా వర్కర్ల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఆదుకోలేదన్నారు. ప్రస్తుత్వం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రతినెల రూ, 18 ,000 వేతనం ను ప్రకటించాలని, డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై తెలిపిన డిమాండ్లను సకాలంలో ప్రభుత్వం పూర్తి చేయలన్నారు, లేనియెడల నిరవధిక సమ్మె నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు. అనురాధ, శశికళ, ఆశ బి, భాగ్యలక్ష్మి, కవిత ,నిర్మల, రమాదేవి, అంజమ్మ ,భారతి, పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి గోవిందురాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పిలుపులో భాగంగా మక్తల్ మండలంలోని ఆశలు పాల్గొని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70000 మంది ఆశలు పనిచేస్తా ఉన్నారు పరితోషకం పేరుతో పని చేస్తున్నారు. ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి డిమాండ్ చేశారు ఆశలకు పిఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలి.ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. ఆశలకు దాన సంస్కరణ కోసం 50,000 ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి,చేయిస్తూ శ్రమ దోపిడి గురిచేస్తూ అదన పనులు ఆపాలి. చనిపోయిన వాళ్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఇందిరా, అనిత యశోద, అమీనా బేగం, గోవిందమ్మ సుజాత, అనురాధ లక్ష్మి,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో నూతన ఆరోగ్య కేంద్రం ముందు సోమవారం ఆశా వర్కర్లు సమ్మెలో పాల్గొని కనీస వేతనం 18000 వేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా కేంద్రం ముందు జరిగిన నిరవధిక సమ్మెను ప్రారంభించి సమ్మెలో పాల్గొన వివిధ గ్రామల చెందిన ఆశా వర్కర్లు సిహెచ్ రజిత, పి వెంకటమ్మ, హేమలత, విజయ, పార్వతమ్మ, రేణమ్మ, గెల్వమ్మ, అలివేల, కృష్ణా భాయి, శ్రీమతి, అలివేల, చంద్రకళ, జయమ్మ, పద్మ, మొగులమ్మ, రేనమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న వారికి 18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల ఆశా వర్కర్ల యూనియన్ , సిఐటియుఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఇవ్వాలని, ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపజేయాలని ,పారి తోషికం లేని అదనపు పనులను ఆశాలతో చేయించకూడదని, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పని భారాన్నితగ్గించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మండల ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు రాణి, రేణుక భాగ్యమ్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగంలో దాదాపుగా 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న 28 వేల మంది ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ లో ఉన్న కరోనా



రిస్క్ అలవెన్స్ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు చాలీ చాలని వేతనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల యొక్క ఆరోగ్య సంక్షేమ కోసం పాటుపడుతున్న ఆశలకు పనిచేస్తేనే వేతనం అనే విధంగా అధికారుల దయా దక్షిణ్యాలపై ఆధారపడి విధి నిర్వహణ కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన అనేక ట్రైనింగ్ లు పొంది రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పని చేయడం బిపి షుగర్ థైరాయిడ్ పోలియో బాలింతల యోగక్షేమాలు నిత్యం పర్యవేక్షణ చేస్తున్న ఆశలకు ఫిక్స్ డు వేతనం చెల్లించడంలో అధికారులు ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యారని ఆయన అన్నారు. కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిక్స్ డు వేతనం చెల్లిస్తుంటే మరి తెలంగాణ ధనిక రాష్ట్రంలో ఎందుకు చెల్లించడం లేదని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేకమంది ఆశాల ప్రాణాలు పోయిన మొక్కవోని ధైర్యంతో ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) గుర్తింపు పొందిన ఆశలకు ప్రభుత్వం మాత్రం చాలీచాలని వేతనం ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ మాత్రం వేతనాలు పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం మీరిచ్చే 9750 రూపాయలు వేతనం కాదని పారితోషకం అని గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సేవలు గుర్తించి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఆశాలకు ఫిక్స్ డు వేతనం 18000 చెల్లించాలని ఆశలకు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని ఏఎన్ఎం జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కలిగించాలని వెయిటేజ్ మార్కులు నిర్ణయించాలని మట్టి ఖర్చులకు 50,000 చెల్లించాలని పారితోషకం లేని పనులు ఆశాలతో చేయించకూడదని టీబీ స్పూట మీ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని టీబీ లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ముద్రించి ఇవ్వాలని ఆశాలకు ప్రసూతి సెలవులు పైన సర్క్యులర్ ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ లు రాధా సునీత భారతి గౌసియా గంగా అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సాయిలీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపటిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిర్మల, శ్రీలత, మంజుల ,పార్వతమ్మ, అలివేల, గీత, లక్ష్మీ, విద్యావతి, రేవతి ,చేన్నమ్మసులోచన ,కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



142 జీఓ ను రద్దు చేయాలి



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన 142 జీవోను వెంటనే రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో ఆరోగ్యశాఖ ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయ ఏ ఓ నర్సింగరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎన్. శైలజ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ ఉద్యోగి అశోక్ మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నష్టం కలిగించే జీవో నెంబర్ 142 జీవోను వెంటనే రద్దుచేసి ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అందరూ బాగుండాలి : కొత్తకోట సిద్ధార్థ రెడ్డి



నవ తెలంగాణ- ఊట్కూర్

అందరూ బాగుండాలని వినాయకుని కోరుకోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కుమారుడు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఉట్కూరులోని గణేష్ మండపాలలో కొలువుతీరిన వినాయకులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అందరు బాగుండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం చేశారు. సందర్భంగా కొత్తకోట సిద్ధార్థ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి తో పాటు అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

ఉట్కూర్ లో బాంబు స్కడ్ తనిఖీలు



నవ తెలంగాణ ఊట్కూర్

జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఉట్కూర్ మండల కేంద్రంలో వివిధ వినాయక మండపాల దగ్గర, ప్రధాన చౌరస్తాలలో బాంబు విచ్ఛిన్నకర పోలీసు బృందము, డాగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించిన, అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి కాల్ చేయాలని ఎస్పీ సూచించారు.

మత్స్యకారులను ఆర్థికంగా బలపేతం చేయటమే లక్ష్యం

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- ఉచిత చేప పిల్లల పంపిణీ

నవ తెలంగాణ- ఊట్కూర్

మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థికంగా బలపేదం చేయాలని ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైనఊట్కూర్ పెద్ద చెరువులో ఆయన ఉచిత చేప పిల్లలను వదిలారు అలాగే చిన్న పొర్ల బిజ్వార్ అవుసలోనిపల్లి పులిమామిడి కొల్లూర్ తదితర గ్రామాలకు చేప పిల్లలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదగాలని ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయ న్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశోక్ గౌడ్ ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మండల బి ఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి సుధాకర్ రెడ్డి శివరామరాజు మత్స్యశాఖ సొసైటీగా సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- ఊట్కూర్

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని అమీన్పూర్ నుండి నారాయణపేటకు వెళ్లే రోడ్డు హై లెవెల్ వంతెన కు 5 కోట్ల 60 లక్షల వ్యాయంతో నిర్మాణం పనులకు గాను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతూ ప్రజలకు ఏ లోటు లేకుండా సంక్షేమ పథకాలను అందజేస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నియోజవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు ముందు వెళుతూ ప్రతి గ్రామానికి అభివృద్ధి పరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి తగ్గట్టుగా అభివృద్ధి పరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రజలకు అనేక



సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సాధించిన ఘనత గొప్పదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే బ్రిడ్జి నిర్మాణం పనులు కోసం భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు టిఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ అభ్యర్థి జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రకాశ్ రెడ్డి, మౌలాలీ,గోపాల్, నరిసింహులు, ఈశ్వర్, భీమన్న, నాగేంద్ర, మల్లేష్, మిందలన్న,నాగరాజు, బోజ్జన్న,సువన్నసంజన్న తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమరావాయి కృష్ణారెడ్డి,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, గట్టు సత్యనారాయణ, కృష్ణమూర్తి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఆనంద్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- ఊట్కూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీలకు రిటైర్మెంట్ కల్పించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు. మక్తల్ లో అంగన్వాడీలు చేస్తున్న 12 వరోజు సమ్మె రిలే నిరాహార ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరిని రాష్ట్ర



ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని పేర్కొన్నారు. వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్ రామిరెడ్డి మాట్లాడుతూకనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ పీఎఫ్ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్ల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని వారికి ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో , సిఐటియు జిల్లా నాయకులు గోవింద్ రాజ్ , అంగన్వాడీలు డి. విజయలక్ష్మి మంజుల , గిరిజ, జమున, విజయలక్ష్మి, సుశీల, భారతమ్మ, లక్ష్మీదేవి, సునంద, కళావతి, అనిత, సునీతనర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. ఎస్ భాగ్యలక్ష్మి, సునీత, గిరిజ , వాయిదా బేగంవెంకటమ్మ. ఉమాదేవి మణెమ్మ శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జోషి మాట్లాడుతు గత 15 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం ఇదివరకు చర్చలు నిర్వహించకపోవడం జరుపకపోవడం15వ రోజు అంగన్వాడీల సమ్మెలో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ గత 15 రోజులుగా అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న వాళ్లకు కనీస వేతనం ఇవ్వాలని రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి యూనియన్ నాయకులతో చర్చలు జరపాలని కోరారు. లేని ఎడల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధా, వసంత భాయ్, నాగజ్యోతి, స్వరాజ్యలక్ష్మి, ప్రమీల, అమరావతి, సంతోష తదితరులు పాల్గొన్నారు.

